
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 234 | శుక్రవారం 4 ఏప్రిల్ 2025 | పేజీలు : 4 | వెల : 3/-



# కాంగ్రెస్‌లో హీట్

అంకుశం ప్రత్యేక ప్రతినిధి హైదరాబాద్

తెలంగాణ కాంగ్రెస్‌లో మంత్రి వర్గ విస్తరణ హీట్ కనిపిస్తోంది. హైకమాండ్ నుంచి పేర్లు రాకపోవడంతో ఎప్పటికప్పుడు వాయిదా పడుతూ వస్తోంది. ఉగాది రోజు అనుకున్నారు. కానీ జరగలేదు. ఆ రోజు సీఎం రేవంత్.. గవర్నర్ ను కలవడంతో మూడో తేదీన మంత్రి వర్గ విస్తరణ జరుగుతుందని అనుకున్నారు. మూడో తేదీ వచ్చినా కాంగ్రెస్ లో ఎలాంటి సందడి కనిపించడం లేదు. అయితే ఆశావహులు మాత్రం తమ ప్రయత్నాలు తాము చేస్తున్నారు. తాజాగా ఇబ్రహీపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తనకు మంత్రి పదవి ఇవ్వకపోతే రాజీనామా చేస్తానని ప్రకటించారు.రెడ్డి సామాజికవర్గం అయినందున అవకాశం ఇవ్వలేకపోతే.. ఏ సామాజికవర్గానికి అవకాశం ఇస్తారో చెబితే ఆ సామాజికవర్గం నేతను తన నియోజకవర్గం ఇబ్రహీపట్నం ను?ంచి నిలబెట్టి గెలిపిస్తానని ప్రకటించారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోకి వచ్చే రంగారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ కు వచ్చిన సీట్లలో ఇబ్రహీంపట్నం ఒకటి. - మిగతా3లో

- హైకమాండ్ నుంచి పేర్లు రాకపోవడంతో ఎప్పటికప్పుడు వాయిదా పడుతూ వస్తోంది.
- ఉగాది రోజు అనుకున్నారు. కానీ జరగలేదు.
- ఆ రోజు సీఎం రేవంత్.. గవర్నర్ ను కలవడంతో మూడో తేదీన మంత్రి వర్గ విస్తరణ జరుగుతుందని అనుకున్నారు.
- గవర్నర్ ను కలవడంతో మూడో తేదీన మంత్రి వర్గ విస్తరణ జరుగుతుందని అనుకున్నారు
- మూడో తేదీ వచ్చినా కాంగ్రెస్ లో ఎలాంటి సందడి కనిపించడం లేదు
- అయితే ఆశావహులు మాత్రం తమ ప్రయత్నాలు తాము చేస్తున్నారు
- తాజాగా ఇబ్రహీపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తనకు మంత్రి పదవి ఇవ్వకపోతే రాజీనామా చేస్తానని ప్రకటించారు

# 10 నిమిషాల్లోనే రిజిస్ట్రేషన్ పూర్తి

- గంటల కొద్ది వేచి చూసే విధానానికి స్వస్తి
- అవినీతి తగ్గిపోతుంది.. పారదర్శకత పెరుగుతుంది
- స్లాట్ బుకింగ్ సేవలను ప్రారంభించిన మంత్రి అనగాని సత్యప్రసాద్



అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో దస్తావేజులు రిజిస్ట్రేషన్ కోసం స్లాట్ బుకింగ్ సేవలను శుక్రవారం అమరావతిలోని సచివాలయంలో రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ప్రారంభించారు. రెవెన్యూ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఆర్ పి సిసోడియా, రిజిస్ట్రేషన్స్ అండ్ స్టాంప్స్ ఐజీ హరి నారాయణ, అడిషనల్ - మిగతా3లో



## డీఎంకే సర్కార్‌కు ఎదురుదెబ్బ

- నీట్ పరీక్ష నుంచి తమ రాష్ట్రాన్ని మినహాయించాలని తమిళనాడు చేసిన అభ్యర్థనను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తిరస్కరణ
- నీట్‌కు వ్యతిరేకంగా తమిళనాడు ఎప్పటి నుంచో పోరాటం చేస్తోంది.
- దక్షిణ రాష్ట్రం మరోసారి అవమానానికి గురైంది
- "కేంద్రం తమిళనాడు అభ్యర్థనను తిరస్కరించవచ్చు
- కానీ, మన పోరాటం మాత్రం ఆగదు
- న్యాయ నిపుణులపై చర్చించి ఈ నిర్ణయాన్ని సవాల్ చేసే అంశం పరిశీలిస్తాం

# విద్య-వైద్య రంగాలు తమ ప్రాధామ్యాలు

- ప్రతి నియోజకవర్గంలో వంద పడకల ఆస్పత్రి
- కొత్తగా 13 డ్రగ్ డీఎడిక్షన్ సెంటర్లు
- పీపీపీ పద్ధతిలో ఆస్పత్రులు నిర్మించి, నిర్వహించేలా ఆలోచన
- రాష్ట్రంలో వైద్యసేవల్ని మరింత విస్తత పరచాలి
- అమరావతిలో మెగా గ్లోబల్ మెడిసిటీ ప్రాజెక్టు ఏర్పాటు చేసేందుకు చర్యలు
- ప్రపంచ దేశాలన్నీ వైద్యం కోసం అమరావతి వచ్చేలా అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దాలి
- వైద్యారోగ్య శాఖ సమీక్షలో సీఎం చంద్రబాబు



అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి

రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో 100 పడకల నుంచి 300 పడకల సామర్థ్యంతో మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రులు స్థాపించేలా కార్యాచరణ ప్రారంభించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. మొత్తం 175 నియోజకవర్గాలకు గాను 100 పడకలకు పైగా సామర్థ్యం ఉన్న ఆస్పత్రులు ఇప్పటికే 70 వరకు ఉన్నాయని, మిగిలిన 105 నియోజకవర్గాల్లో మల్టీ స్పెషాలిటీ హాస్పటల్స్ నిర్మాణం జరిగేలా త్వరితిగతిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. పీపీపీ పద్ధతిలో ఆస్పత్రులు నిర్మించి, నిర్వహించేలా ఆలోచన - మిగతా3లో

## తమిళనాడు బీజేపీ అధ్యక్షుడి రేసులో ఆ నలుగురు


- ప్రస్తుతం ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడుగా ఉన్న కె.అన్నామలై కీలక వ్యాఖ్యలు చేయడంతో ఆయన స్థానంలో ఎవరికి పార్టీ అధ్యక్షుడి పగ్గాలు అప్పగించనున్నారనే ఊహాగానాలు



- ఈనెల 8-10 తేదీల మధ్య కొత్త నేతను పార్టీ అధిష్టానం ఎన్నుకునే అవకాశం

# ఏపీలో నామినేటెడ్ పదవుల పండగ

- 38 మార్కెట్ కమిటీలకు ఛైర్మన్ల పేర్లను ప్రభుత్వం శుక్రవారం ప్రకటించింది.
- ఏఎంసీ ఛైర్మన్ పదవుల్లో 31 టీడీపీ, 6 జనసేన, 1 బీజేపీ నేతలకు
- ఇక త్వరలోనే మిగిలిన మార్కెట్ కమిటీల ఛైర్మన్లను ప్రకటిస్తామని ప్రభుత్వం స్పష్టం
- పలువురు సీనియర్ నేతలకు ఇప్పటికే విడతల వారిగా కీలక పోస్టులు



అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి

ఏపీలో నామినేటెడ్ పదవుల కేటాయింపు కొనసాగుతోంది. అందులోభాగంగా 38 మార్కెట్ కమిటీలకు ఛైర్మన్ల పేర్లను ప్రభుత్వం శుక్రవారం ప్రకటించింది. ఈ ఏఎంసీ ఛైర్మన్ పదవుల్లో 31 టీడీపీ, 6 జనసేన, 1 బీజేపీ నేతలకు కేటాయించింది ప్రభుత్వం. అభ్యర్థుల ఎంపికలో ప్రజాభిప్రాయానికి ప్రాధాన్యత ఇచ్చినట్లు తెలుస్తోంది. ఇక త్వరలోనే మిగిలిన మార్కెట్ కమిటీల ఛైర్మన్లను ప్రకటిస్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది. అందుకోసం కసరత్తు జరుగుతోందని పేర్కొంది. 2024 మే, జూన్ మాసాల్లో జరిగిన ఎన్నికల్లో రాష్ట్ర ఓటరు కూటమికి పట్టం కట్టాడు. దీంతో చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం కొలువు తీరింది. అయితే ఈ ఎన్నికల్లో బీజేపీ, జనసేన, టీడీపీ కలిసి పోటీ చేశాయి. ఈ నేపథ్యంలో సీట్ల సర్దుబాటులో భాగంగా పలువురు సీనియర్లు ఎన్నిక వేళ.. సీట్లు వదులుకోవాల్సి వచ్చింది. అధికారంలోకి వచ్చిన అనంతరం - మిగతా3లో

# సెకీ విద్యుత్ ఒప్పందంపై అమెరికాలో నమోదైన కేసుపై ప్రభుత్వం స్పందించాలి

**యూజర్స్ చార్జీలు రద్దు చేయాలి**

**సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ**




**కర్నూలు :** రాష్ట్ర ప్రభుత్వం సెకీ ఒప్పందం కోసం ఆదానితో రూ. 1750 కోట్ల లంచం తీసుకున్నట్లు అమెరికాలో నమోదైన కేసుపై ప్రభుత్వం స్పందించాలని సీపీఐ రాష్ట్రకార్యదర్శి కె. రామకృష్ణ డిమాండ్ చేశారు. అదానికి అమెరికా కోర్టు నోటీసులు కూడా ఇచ్చిందన్నారు. ఏపీలో ఇన్ని వసతులు ఉంటే రాజస్తాన్ నుండి విద్యుత్ తీసుకోవడమేమిటని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం సెకీ విద్యుత్ ఒప్పందం, ప్రజలకు భారమైన యూజర్స్ చార్జీలు వెంటనే రద్దుచేయాలని శుక్రవారం కర్నూలు నగర శివారుల్లో ఉన్న ఏపీఈఆర్సీ కార్యాలయంలో యాక్సస్ఎనర్జీ 400 మెగావాట్ల విద్యుత్ ఎస్సీడీపీఎల్ కొనుగోలు ఒప్పందంపై ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో ఆయన చైర్మెన్ దష్టికి తీసుకు వచ్చారు. అనంతరం రామకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం ఆదానితో రాజస్తాన్ నుండి ఇక్కడకు విద్యుత్ సరఫరా చేయుటకు ఒప్పందం కుదుర్చుకోవడం దారుణమన్నారు. ఈ ఒప్పందం వలన రాష్ట్రప్రజలపై 25 సంవత్సరాల్లో రూ.1.20 లక్షల కోట్ల భారం పడుతుందన్నారు. విద్యుత్ యూనిట్ 25 సంవత్సరాల తరువాత రూ. 6.25 పైసలు పడుతుందన్నారు. ఏపీలో సోలార్ విద్యుత్ అవకాశం ఉంటే ఆనాడు ప్రభుత్వం ఆదానితో ఎందుకు ఒప్పందం చేసుకోవాల్సి వచ్చిందని ప్రశ్నించారు. 2021లో గుజరాత్ రాష్ట్రం యూనిట్ రూ. 1.99 పై ఇస్తుంటే రాజస్తాన్తో యూనిట్ రూ.2.49 పై ఎందుకు ఒప్పందం చేసుకోవాల్సి వచ్చిందో చెప్పాలన్నారు. ఇది అతిపెద్దస్కాం అని వెంటనే దీనిని రద్దుచేయాలన్నారు. ఎన్నికల ముందు దీనిపై ఏపీ హైకోర్టులో ప్రస్తుత ఆర్థిక మంత్రి పయ్యావులకేశవ్ కోర్టులో కేసు వేశారని అధికారంవచ్చిన తరువాత పట్టించు కోకపోవడం దారుణమన్నారు. సీపీఐ తరుపున మేము కేసు వేశామన్నారు. ఏపీఈఆర్సీ పరువు కాపాడాలని, వెంటనే సెకి ఒప్పందం రద్దుచేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఎన్నికల ముందు అప్పటి ప్రభుత్వం ఇష్టాను సారంగా వేసిన యూజర్చార్జీలు తమ ప్రభుత్వం వస్తే విద్యుత్చార్జీలు పెంచమని,యూజర్స్ చార్జీలు తగ్గిస్తామన్న చంద్రబాబునాయుడు సెకి ఒప్పందం వెంటనే రద్దుచేయాలని, యూజర్సార్జీలు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఏపీఈఆర్సీ చైర్మెన్ పీవీఆర్ రెడ్డికి సమస్యలు వివరించి వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో కర్నూలు సీపీఐ జిల్లా కార్యదర్శి బి గిడ్డయ్య, నగర కార్యదరి రామకృష్ణారెడ్డి, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గిడ్డమ్మ, శ్రావణి, నగర కార్యదర్శి భారతి, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమన్న, ఏఐటీయూసీ నగర అధ్యక్షులు వెంకటేష్, అటోవర్కర్స్ యూనియన్ నాయకులు ఈశ్వర్, క్రిష్ణారెడ్డి, నల్లన్న రాముడు, కుమార్,, మల్లిఖార్జున, రామాంజినేయులు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సజ్జలకు ఏమైంది...



**నెల్లూరు :** వైసీపీ కీలక నేత, పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి కొన్నాళ్లుగా తెరపైకి రావడంలేదు. నిన్న జరిగిన స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధుల మీటింగ్ లో కూడా సజ్జల లేరు. వైసీపీలో సహజంగా ఇలాంటి మీటింగ్ లను ఏర్పాటు చేసేది, నిర్వహించేది కూడా ఆయనే, కానీ తాడేపల్లిలో జరిగిన ఈ మీటింగ్ కి ఆయన హాజరు కాలేదు. కొన్నాళ్లుగా అస్సలు తాడేపల్లిలో జరిగే సమావేశాల్లో, బయట జగన్ పాల్గొనే కార్యక్రమాల్లో కూడా సజ్జల కనపడ్డం లేదు. అసలు సజ్జల ఎక్కడున్నారు, పార్టీ కార్యక్రమాలకు ఎందుకు హాజరు కావడంలేదు..వైసీపీ ఓడిపోయిన తర్వాత సజ్జలపై తీవ్ర విమర్శలు వచ్చాయి. ఆయన వల్లే పార్టీ ఓడిపోయిందని ఓ వర్గం విమర్శలు చేసింది. అయితే జగన్ ఈ మాటల్ని పట్టించుకోలేదు సరికదా సజ్జల ప్రయారిటీని ఆయన ఏమాత్రం తగ్గించలేదు. పార్టీ ఓడిపోయిన తర్వాత జరిగిన నిరసనలు, పార్టీ మీటింగ్ లలో కూడా సజ్జల కీలకంగా వ్యవహరించారు. దీంతో ఆయనను వేలెత్తి చూపించేవారు తర్వాతి కాలంలో సైలెంట్ అయ్యారు. ఇక సజ్జల తనయుడు భార్గవ్ రెడ్డికి పార్టీ సోషల్ మీడియా వింగ్ ని పూర్తిగా అప్పగించేయడం కూడా చాలామందికి ఇష్టం లేనట్టుగా ఉంది. ఉన్నది లేనట్టు, లేనిది ఉన్నట్టుగా చూపించి, జగన్ ని భ్రమల్లో పెట్టి వాస్తవాలు తెలియకుండా చేసి పార్టీకి నష్టం జరిగేలా చేశారంటూ సోషల్ మీడియా వింగ్ పై కూడా విమర్శలు వచ్చాయి. కానీ జగన్ పట్టించుకోలేదు. ఆ తర్వాత పోసాని అరెస్ట్, విచారణలో ఆయన చెప్పిన విషయాలు కొన్ని సజ్జలకు వ్యతిరేకంగా ఉన్నాయి. పార్టీ వీడిన సీనియర్ నాయకుడు విజయసాయిరెడ్డి కూడా జగన్ చుట్టూ కోటరీ ఉందని చేసిన ఆరోపణలు కూడా వైరల్ గా మారాయి. ఆ తర్వాతే సజ్జల పార్టీ వ్యవహారాలకు కాస్త దూరం జరిగినట్టు తెలుస్తోంది. పార్టీ తరపున వాయిస్ వినిపించే ఆయన కొన్నాళ్లుగా మీడియా ముందుకు రావడం లేదు. పార్టీ కార్యక్రమాల్లో కూడా కనపడ్డం లేదు. నిజంగానే జగన్ ఆయన్ను దూరం పెట్టారా లేదా అనేది తేలాల్సి ఉంది.ఒకవేళ తనకు తానే సజ్జల, జగన్ కి దూరంగా ఉన్నారా అనేది కూడా తేలాల్సి ఉంది. సహజంగా ఒక పార్టీలో ఇలాంటి ఆరోపణలు వస్తే.. కొన్నాళ్లు సదరు వ్యక్తి పార్టీకి దూరంగా ఉన్నట్టు సీన్ క్రియేట్ చేస్తారు. ప్రస్తుతం వైసీపీలో కూడా అదే జరుగుతోందా అనేది తేలాల్సి ఉంది. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడ జగన్ ని అంటిపెట్టుకుని ఉన్న సజ్జల, 2024 ఓటమి తర్వాత కూడా కొన్నాళ్లు పార్టీ వ్యవహారాల్లో చురుగ్గా ఉన్నారు. సడన్ గా ఇప్పుడు సైలెంట్ అవ్వడం వెనక ఏదో జరుగుతోందనే అనుమానం ఉంది. పరిస్థితులన్నీ చక్కబడిన తర్వాత ఆయన ఎంట్రీ ఇస్తారేమో తెలియాలి.కీలకమైన నేత కొన్నిరోజులుగా కనపడ్డం లేదు. సోషల్ మీడియాలో ఆయనపై వార్తలు వస్తున్నాయి. అయితే దీనిపై పార్టీ నేతలెవరూ స్పందించకపోవడం విశేషం. ఉద్దేశపూర్వకంగానే వారు స్పందించడంలేదా, లేక వారికి కూడా సరైన సమాచారం లేదా అనేది తేలాల్సి ఉంది. గతంలో పార్టీ చేపట్టే కార్యకలాపాలు, నిరసనలు, ప్రెస్ మీట్లలో మాట్లాడాల్సిన అంశాలు.. ఇలాంటివన్నీ సజ్జల నుంచే బయటకు వచ్చేవి. కానీ ఇప్పుడాయన లేకపోయినా నేతలు మీడియా ముందుకొస్తున్నారు. మరి ఈ ఆదేశాలు ఇచ్చేది ఎవరు, ఎవరి డైరక్షన్లో ఇవన్నీ జరుగుతున్నాయి. నేరుగా జగన్ నేతలతో మాట్లాడే అవకాశం లేదు. కార్యక్రమాల గురించి కబురందించడానికి, వాటిని సమన్వయ పరచడానికి కీలక నేత ఒకరు ఉండాలి. సజ్జల లేనప్పుడు ఆ పని ఎవరు చేస్తున్నారు..? ఇవన్నీ ఎలా జరుగుతున్నాయి..? మరికొన్నిరోజులాగితే స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## విద్య-వైద్య రంగాలు తమ ప్రాధామ్యాలు

-మొదటిపేజీ తరువాయి

చేయాలని, ఇందుకోసం ముందుకొచ్చే సంస్థలకు పరిశ్రమల తరహాలోనే సబ్సిడీలు ఇచ్చే విధానం రూపొందించాలని చెప్పారు. శుక్రవారం సచివాలయంలో ఆరోగ్య శాఖపై సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి... రాష్ట్రంలో వైద్యసేవల్ని మరింత విస్తత పరచాలని చెప్పారు. అమరావతిలో మెగా గ్లోబల్ మెడిసిటీ ప్రాజెక్టు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రపంచ దేశాలన్నీ వైద్యం కోసం అమరావతి వచ్చేలా అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దాలని చెప్పారు. విద్య%-%వైద్య రంగాలు తమ ప్రాధామ్యాలుగా చెప్పిన ముఖ్యమంత్రి...గేట్స్ ఫౌండేషన్ సహకారంతో రాష్ట్రంలో అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని అధికారులకు చెప్పారు. పీహెచ్సీ, సీహెచ్సీ స్థాయిలో వైద్యులు అందుబాటులో లేని సమయంలో రోగులకు వర్చువల్ విధానంలో ప్రాథమిక సేవలు అందేలా చూడాలన్నారు. అన్యారోగ్యం బారిన పడిన తర్వాత వైద్యసేవలు అందించే పరిస్థితి నుంచి... ముందు జాగ్రత్తగా ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని సంరక్షించుకునేలా అవగాహన కల్పించాలన్నారు. ఆహారపు అలవాట్లను, జీవన విధానాన్ని మార్చుకోవడం ద్వారా హైపర్ టెన్షన్, డయాబెటిస్ వంటి వ్యాధుల నుంచి చాలావరకు బయటపడవచ్చన్నారు. క్యాన్సర్ స్క్రీనింగ్ ప్రక్రియపైనా ముఖ్యమంత్రి సమీక్షించారు. రూ.32.5 కోట్లతో 25 డ్రగ్ డీఎడిక్షన్ సెంటర్లను బలోపేతం చేయడంతో పాటు, కొత్తగా మరో 13 డ్రగ్ డీఎడిక్షన్ సెంటర్లను ఏర్పాటు చేయాలని సమావేశంలో ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అలాగే ఏజెన్సీ ఏరియాలోని పీహెచ్సీల్లో వైద్య ఖాళీల భర్తీ, విజయనగరంలో కొత్తగా 8 డయాలసిస్ సెంటర్ల ఏర్పాటు, ఎన్టీఆర్, విజయనగరం, బాపట్ల జిల్లాల్లో డయాలసిస్ మెషిన్ల పెంచడం, కొవ్వూరు%-%నిడదవోలు సీహెచ్సీలను అప్గ్రేడ్ చేయడం తదితర అంశాలపైన మార్గదర్శకాలు జారీ చేశారు.

## 10 నిమిషాల్లోనే రిజిస్ట్రేషన్ పూర్తి




-మొదటిపేజీ తరువాయి

ఐజీ ఉదయ భాస్కర్, జాయింట్ ఐజీలు రవికుమార్, సరోజలతో కలిసి స్లాట్ బుకింగ్ అవగాహన కరప్రతాన్ని, పోస్టర్ ను మంత్రి సత్యప్రసాద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలకు సులభతరంగా సేవలు అందించాలనే సీఎం చంద్రబాబు ఆదేశాలకు అనుగుణంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ సేవలను ప్రారంభించినట్లు చెప్పారు. రిజిస్ట్రేషన్ డిపార్ట్ మెంట్ అధికారిక వెబ్ సైట్ లో స్లాట్ బుకింగ్ మాడ్యూల్ ద్వారా ఏ రోజు వీలుంటే ఆరోజు ఆ సమయానికి కొచ్చి రిజిస్ట్రేషన్ చేయించుకునేలా స్లాట్ బుక్ చేసుకోవచ్చని తెలిపారు. దీని ద్వారా ప్రజలు రిజిస్ట్రేషన్ చేయించుకునేందుకు వేచి ఉండాల్సిన అవసరం లేదన్నారు. అమ్మకందారులు, కొనుగోలుదారులు, సాకుక్ష్యులు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు తమకు కుదిరిన సమయాల్లో వచ్చి పని పూర్తి చేసుకోవచ్చన్నారు. స్లాట్ ఆధారిత అపాయింట్మెంట్లు మధ్యవర్తుల ప్రమేయాన్ని తగ్గిస్తాయన్నారు. ఈరోజున మొత్తం 26 జిల్లా ప్రధాన కార్యాలయాల రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఈ సౌకర్యం అందుబాటులోకి వస్తుందని, మొత్తం 296 సబ్ రిజిస్టార్ కార్యాలయాల్లో ఈ స్లాట్ బుకింగ్ సిస్టమ్ దశలవారీగా అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ఇప్పటికే గాంధీనగర్, కంకిపాడు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ప్రయోగాత్మకంగా స్లాట్ బుకింగ్ విధానాన్ని అమలు చేశామని, ప్రజల నుండి సానుకూల స్పందన వస్తోందని తెలిపారు. స్లాట్ బుకింగ్ విధానం ద్వారా అన్లైన్ లో డేటా ఎంట్రీ చేసి డాక్యుమెంట్ ప్రీపేర్ చేసుకొని ఫీజు కూడా కట్టేసి ఆ తర్వాత స్లాట్ బుక్ చేసుకుంటే సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుకు వచ్చిన 10 నిమిషాల్లోనే రిజిస్ట్రేషన్ పూర్తయిపోతుందన్నారు. ఒక వేళ స్లాట్ బుకింగ్ చేసుకోలేకపోయిన వారు సబ్ రిజిస్టార్ ఆఫీసుకు వస్తే సాయంత్రం ఐదు గంటల తర్వాత రిజిస్ట్రేషన్ చేస్తామన్నారు. ప్రభుత్వ సెలవు రోజుల్లో కూడా రూ. ఐదు వేల రూపాయల ప్రత్యేక ఫీజు తీసుకొని రిజిస్ట్రేషన్లు చేస్తామని చెప్పారు. రెవెన్యూ శాఖ స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ ఆర్ పి సిసోదియా మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ల శాఖలో వరుసగా తీసుకొస్తున్న సంస్కరణల కారణంగా అవినీతి తగ్గిపోయి పారదర్శకత పెరుగుతుందన్నారు. రానున్న రోజుల్లో ఫేస్ లెస్, పేపర్ లెస్, క్యాష్ లెస్ గా రిజిస్ట్రేషన్లు జరపాలనేది తమ లక్ష్యమని చెప్పారు.

## ఏపీలో నామినేటెడ్ పదవుల పండగ

-మొదటిపేజీ తరువాయి

నామినేటెడ్ పోస్టులు కట్టబెడతామంటూ వారికి హామీ సైతం ఇచ్చారు. ఇక సదరు ఎన్నికల్లో కూటమిలోని పార్టీలు మొత్తం 175కి 164 స్థానాలకు గెలుచుకున్నాయి. ఈ నేపథ్యంలో నామినేటెడ్ పోస్టుల భర్తీకి చంద్రబాబు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. అందులోభాగంగా పలువురు సీనియర్ నేతలకు ఇప్పటికే విడతల వారిగా కీలక పోస్టులు కేటాయించింది. ఈ కేటాయింపుల్లో సైతం మిత్ర ధర్మం పాటిస్తూ చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తోంది. ఆ క్రమంలో ఏఎంసీ చైర్మన్ల పేర్లను ప్రకటించారు. మిగతా వారి పేర్లను సైతం మరికొద్ది రోజుల్లో ప్రకటించనున్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడిస్తున్నాయి.

# కొలిక్కి వస్తున్న పాస్టర్ ప్రవీణ్ కేసు

**రాజమండ్రి :** పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై దర్యాప్తు ఓ కొలిక్కి వచ్చింది కానీ, ఇంకా పూర్తి కాలేదు. అది కేవలం ప్రమాదమా, లేక ఆయన మరణానికి ఇంకేదైనా కారణం ఉందా అనే విషయంలో పోలీసులు ఫైనల్ జడ్జిమెంట్ ఇవ్వలేదు. ఈలోగా రకరకాల వీడియోలు మీడియాలో, సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. సీసీ టీవీ ఫుటేజీలు, ట్రాఫిక్ కానిస్టేబుల్ చెప్పిన మాటలు, టీస్టాల్ ఓనర్ చెబుతున్న మాటలు.. ఇలా ఇవన్నీ క్రోడీకరించి చూస్తే అది కేవలం ప్రమాదమే అనే విధంగా ఈ కేసుకి ఓ ముగింపు వచ్చే అవకాశం ఉంది.సీసీ కెమెరాల ఫుటేజీలను కూడా కొంతమంది నమ్మడం లేదు. అదే సమయంలో ట్రాఫిక్ కానిస్టేబుల్ చెప్పిన మాటల్ని కూడా కేఏపాల్ వంటి వారు నమ్మడం లేదు. ఒకవేళ ట్రాఫిక్ కానిస్టేబుల్ చెప్పిందే నిజమైతే, పాస్టర్ ప్రవీణ్ మద్యం మత్తులో ఉండి ఉంటే, ఆయన్ను అప్పుడే అరెస్ట్ చేసి ఉండాలి కదా అనేది పాల్ ప్రశ్న. డ్రంక్ అండ్ డ్రైవ్ అనేది నేరం కాబట్టి.. ఆయనను అరెస్ట్ చేసి ఉండాలని, బండి నడిపేందుకు అనుమతించకుడా ఉండాల్సిందని అంటున్నారు పాల్. ఒకవేళ అప్పుడే ప్రవీణ్ ని ట్రాఫిక్ కానిస్టేబుల్ వారించి ఉంటే ఈ ప్రమాదం జరిగి ఉండేది కాదు కదా అని అంటున్నారు పాల్. అది యాక్సిడెంట్ కాదు, ముమ్మాటికీ హత్యేనంటున్నారు పాల్.ప్రవీణ్ పగడాల మృతి విషయంలో నిజాలన్నీ బయటకు రావాలని డిమాండ్ చేస్తున్నారు కేఏపాల్. తాను సుప్రీంకోర్టులో కేసు వేస్తానంటున్నారాయన. ఏపీ హైకోర్టుకి వెళ్తానని, ఇంటర్నేషనల్ క్రిమినల్ కోర్టులో ఈ విషయాన్ని రెయిజ్ చేస్తానని, సీబీఐ నుంచి ఎఫ్బీఐ దాకా విచారణ కోరతానని అంటున్నారు. తాను ఇవన్నీ చేయకముందే ఏపీ పోలీసులు నిజా నిజాలు బయటపెట్టాలంటున్నారు. ప్రవీణ్ సొంత సోదరి చెప్పిన మాటలు కాకుండా, ఎవరో ట్రాఫిక్ ఎస్సై చెబితే అతను ప్రవీణ్ పగడాల అని నమ్మేస్తారా అని ప్రశ్నిస్తున్నారు పాల్.ఎన్ని సీసీ టీవీ ఫుటేజీలు వచ్చినా నమ్మేది లేదని అంటున్నారు మాజీ ఎంపీ హర్షకుమార్. హర్షకుమార్ ఆరోపణలపై ఇప్పటికే ఓసారి ఏపీ పోలీసులు వివరణ కోరారు. ఆయన ఆరోపణలకు ఆధారాలుంటే చూపాలన్నారు. సీసీ టీవీ ఫుటేజీ బయటకు వచ్చాక ఆందోళన చేస్తున్న చాలామంది వెనక్కు తగ్గారు. కానీ హర్ష కుమార్ మాత్రం ఆ సీసీ టీవీ ఫుటేజీలు అన్నీ ఫేక్ అని అన్నారు. కావాలనే ఈ కేసుని తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు.అయితే ప్రవీణ్ భార్య, ఆయన సోదరుడు మాత్రం ఈ కేసు విషయంలో బయట వ్యక్తుల ఇన్వెస్టిగేషన్ ఇక ఆపేయాలని సూచించారు. ప్రవీణ్ మరణాన్ని కొందరు తమ సొంత ప్రయోజనాలకోసం ఉపయోగించుకోవాలని చూస్తున్నారని అన్నారు. అలాంటి పనులు ఆపేయాలని కోరారు.ఇప్పటి వరకు విడుదలైన సీసీ టీవీ ఫుటేజీలన్నిటిలో ప్రవీణ్ కుమార్ మాస్క్ తోనే ఉన్నారు. ఆయన్ను చూసిన వారు కూడా మాస్క్ ఉండగా చూశారు కానీ, మాస్క్ లేకుండా ఆయన ముమ్మాటికీ ప్రవీణే అని చెప్పేవారు లేరు. పోనీ వైన్ షాప్ లో ఉన్న వీడియోలు ఫేక్ అనుకుందాం. కానీ ఆయన లారీని ఢీకొని కిందపడిపోయిన వీడియోని ఎవరూ రీక్రియేట్ చేయలేరు కదా. అలా చేస్తే వారి ప్రాణాలకే ముప్పు కదా. సో ఆ వీడియోలను మార్ఫింగ్ అని అంత తేలిగ్గా కొట్టిపారేయలేం. ఈ సంఘటనపై మరోసారి ఏపీ పోలీసులు క్లారిటీ ఇచ్చే వరకు ఈ వాద ప్రతివాదాలు జరుగుతూనే ఉంటాయి.

కోదాడలో 650, బెజవాడలో 872, ఏలూరులో 350 ఫోన్ పే

పాస్టర్ ప్రవీణ్ పగడాల కేసులో పోలీసులు చిక్కుముడులు విప్పుతున్నారు. ఈ కేసులో పక్కా సాక్ష్యాలతోనే మీడియా ముందుకు వస్తున్న ఏపీ పోలీసులు.. అతను హైదరాబాద్ నుంచి బయల్దేరిన దగ్గరి నుంచి మరణించే వరకు ఎక్కడెక్కడ ఆగాడు అనే విషయాలు అన్నిటికి సమాధానాలను సీసీ కెమెరా ఫూటేజ్ తో చెప్పేస్తున్నారు. విజయవాడలో ప్రవీణ్ 4 గంటల సేపు ఆగిన విషయాన్ని బయటపెట్టిన పోలీసులు.. అతను ఎక్కడ ఉన్నాడు అనే విషయాలను ఫోటోలు, వీడియోలతో సహా చూపించారు.రాజమహేంద్రవరం చేరుకోవడానికి ముందు ప్రవీణ్ విజయవాడలో ఆగాడని ఏలూరు రేంజ్ ఐజీ అశోక్కుమార్ వెల్లడించిన తర్వాత.. దానిపై పోలీసులు సాంకేతిక ఆధారాలను బయటకు తీసే ప్రయత్నం చేసారు. సీసీ కెమెరాల ఫుటేజీ ద్వారా ప్రవీణ్ ప్రతి కదలికను పోలీసులు బయటపెట్టారు. విజయవాడ, రాజమహేంద్రవరం పోలీసులు మొత్తం 300 కెమెరాల ఫుటేజీలను పరిశీలించారు.అతను విజయవాడలో మద్యం కొన్నాడు అని గుర్తించారు. అంతకంటే ముందే కోదాడలో మద్యం కొన్నట్టు తేల్చేసారు. ఈ నెల 24న ఉదయం 11 గంటలకు హైదరాబాద్ నుంచి బయల్దేరాడు. అదేరోజు మధ్యాహ్నం సమయంలో కోదాడలోని మద్యం దుకాణంలో రూ.650తో మద్యం సీసా కొనుగోలు చేసి, ఫోన్పే ద్వారా చెల్లించాడు అని సాక్ష్యాలను సేకరించారు. ఇక ఏపీలోకి అడుగు పెట్టడానికంటే ముందే అతను మద్యం తాగినట్టు గుర్తించారు. ఆయన ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల-పరిటాల మధ్య అదుపుతప్పి పడిపోవడంతో బుల్లెట్ హెడ్లైట్ పగిలింది. అలాగే బండికి ఉన్న బంపర్ కూడా వంగింది. ప్రవీణ్ చేతులకు కూడా గాయాలయ్యా యి.ఆ తర్వాత విజయవాడ రూరల్ గొల్లపూడిలో పెట్రోల్ బంకులో పెట్రోల్ పోయిన్చుకున్నాడు. అప్పటికే అతను మాట్లాడలేని పరిస్థితిలో.. ఉండి అక్కడి సిబ్బందికి సైగలు చేసాడు. ఈ విషయాన్ని బంకు సిబ్బంది పోలీసులకు తెలిపారు. అతను 8 వేళ్ళు చూపించగా? రూ.800కు పోయమంటారా అని సిబ్బంది మళ్లీ అడగగా.. కాదు అని తల ఊపాడు. ఎనిమిది లీటర్లు పోయమంటారా అంటే అడిగితే అవునని సంకేతం ఇస్తూ తల పైకి, కిందకు ఊపారట. దీనికి సంబంధించిన డబ్బులను కూడా అతను రూ.872 ఫోన్ పే చేశాడు.అక్కడికి వచ్చే సమయానికే అతని చేతులకు గాయాలు ఉన్నాయని.. బుల్లెట్ హెడ్లైట్ ఊడిపోయి ఉందని బంకు సిబ్బంది పోలీసులకు తెలిపారు. పెట్రోల్ బంకు సీసీ కెమెరాల ఫుటేజీని పెట్రోల్ బంక్ నుంచి పోలీసులు స్వాధీనం చేసుకుని విచారించారు. ఆ తర్వాత ఆయన జాతీయ రహదారిపై దుర్గగుడి ఫ్లై ఓవర్, రాజీవ్గాంధీ పార్కు, పండిట్ నెహ్రూ బస్స్టేషన్ మీదుగా బెంజిసర్కిల్ రెండో ఫ్లైఓవర్ ఎక్కి మహానాడు జంక్షన్కు చేరుకున్నాడు ప్రవీణ్. ఆ మార్గంలోని అన్ని సీసీ కెమెరాల్లో ప్రవీణ్ బుల్లెట్పై వెళ్తున్న దృశ్యాలు పోలీసులకు కనిపించాయి. మహానాడు కూడలి దాటాక రామవరప్పాడు రింగ్ వస్తుంది.ఇక్కడ సీసీ కెమెరాలను పరిశీలించిన పోలీసులకు ప్రవీణ్ కనిపించలేదు. దీనితో ఈ సమయంలో ఏదో జరిగిందని అనుమానించిన పోలీసులు.. రామవరప్పాడు రింగ్కు పది మీటర్ల దూరంలోనే వోక్స్ వ్యాగన్ షోరూమ్కు ఎదురుగా జాతీయ రహదారిపై బుల్లెట్పై నుంచి ఆయన పడిపోగా అక్కడ ఉన్న ఆటో డ్రైవర్లు అతడిని గుర్తించి అక్కడ విధుల్లో ఉన్న ట్రాఫిక్ ఎస్ఐ సుబ్బారావుకు విషయం చెప్పగా.. ఆయన అక్కడికి చేరుకొని.. పక్కన ఉన్న రెయిలింగ్ వద్ద కూర్చోబెట్టారు. ఆ తర్వాత పాస్టర్ను ఎస్ఐ నెమ్మదిగా నడిపించుకుంటూ వచ్చారు.

# మహిళల జీవన ప్రమాణాలను పెంపొందించడమే లక్ష్యం




- : రాష్ట్ర సెర్ప్ సీఈఓ కరుణ వాకటి,
- : గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు తలసరి ఆదాయం పెంచేలా చర్యలు
- : జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,
- : రాష్ట్రంలో ఫ్లిప్ కార్ట్ మరియు సెర్ప్ ఆధ్వర్యంలో అనంతపురంలో తొలి వర్క్ షాప్

**అంకుశం న్యూస్ అనంతపురం, ఏప్రిల్ 04 :** మహిళల జీవన ప్రమాణాలను పెంపొందించడమే లక్ష్యమని రాష్ట్ర సెర్ప్ సీఈఓ కరుణ వాకటి, ఐ.ఏ.ఎస్ పేర్కొన్నారు. శుక్రవారం అనంతపురం నగరంలోని అలెగ్జాండర్ హెూటల్ లో విలువ ఆధారిత మార్కెటింగ్ ( వాల్యూ చేంజ్ డెవలప్మెంట్ అండ్ మార్కెటింగ్ ఇంటర్వెన్షన్) పై రాష్ట్రస్థాయి వర్క్ షాప్ ను నిర్వహించగా, ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, , జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మతో కలిసి రాష్ట్ర సెర్ప్ సీఈఓ కరుణ వాకటి, పాల్గొన్నారు.

- ఈ సందర్భంగా రాష్ట్ర సెర్ప్ సీఈఓ కరుణ వాకటి, ఐ.ఏ.ఎస్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మహిళల జీవన ప్రమాణాలను పెంపొందించడమే లక్ష్యంగా ఫ్లిప్ కార్ట్ మరియు సెర్ప్ ఆధ్వర్యంలో ఎంఓయూ కుదుర్చుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి ముందుకు వచ్చినందుకు ఫ్లిప్కార్ట్ బృందానికి ధన్యవాదాలు తెలిపారు.

- ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, మాట్లాడుతూ అనంతపురం నగరంలోని అలెగ్జాండర్ హెూటల్లో రీజినల్ లెవెల్ వర్క్ షాప్ సెర్ప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అనంతపురం జిల్లా కేంద్రంగా నిర్వహించిన ఈ వర్క్ షాప్ లో అనంతపురం, శ్రీ సత్య సాయి, కడప, కర్నూలు, నంద్యాల జిల్లాలకు చెందిన పిడీలు, డిపిఎంలు, ఏపీఎం- ఎఫ్పిఓలు, ఎఫ్పిఓ బోర్డు డైరెక్టర్స్, ఏపీఎంలు- ఎంఎస్ లు పాల్గొనడం జరిగిందన్నారు. రాష్ట్రస్థాయిలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో ఫ్లిప్ కార్ట్ మరియు గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పావర్టీ)ఆధ్వర్యంలో ఎంఓయు కుదుర్చుకున్నారన్నారు. అందులో భాగంగా ఐదు జిల్లాలకు సంబంధించి తొలి వర్క్ షాప్ ను నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. అనంతపురం జిల్లాలాంటి గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు తలసరి ఆదాయం పెంచే కార్యక్రమం చేపడుతున్నామన్నారు. దళారుల ఇబ్బందులు లేకుండా ప్రతి కేజీకి ఎక్కువ ధరను తీసుకొచ్చేలా మంచి ఆలోచనను రాష్ట్ర ముఖ్యమంత్రి చేశారని, తద్వారా జిల్లా కేంద్రంలో ఈ వర్క్ షాప్ ఏర్పాటుకు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. దీనిని విజయవంతం చేస్తూ ఈ వర్క్ షాప్ ను ప్రారంభించుకున్నామని తెలిపారు. నిర్ణీత గడువులను నిర్ణయించుకుని రాబోయే రోజుల్లో దీనిని



ఎలా అమలు చేస్తామనే అంశంపై ఇందులో చర్చించడం జరుగుతుందన్నారు. భారతదేశంలో ఫ్లిప్ కార్ట్ సంస్థ రెండు రాష్ట్రాలతో ఎంవోయులు కుదుర్చుకోవడం జరిగిందని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతో ఒప్పందం కుదుర్చుకున్న తర్వాత తొలి వర్క్ షాప్ ను జిల్లాలో నిర్వహించడం శుభసూచకం అన్నారు.

- ఈ కార్యక్రమంలో సెర్ప్ ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ బి.శ్రీనివాసులు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, డీఆర్డీఏ పిడి బి.ఈశ్వరయ్య, ఇతర జిల్లాల డీఆర్డీఏ పిడిలు నరసయ్య, ఆనంద్ నాయక్, శ్రీధర్ రెడ్డి, రమణారెడ్డి, ఫ్లిప్ కార్ట్ గ్రాసరి మేనేజర్ గిరిబాబు, సెర్ప్ అదనపు డైరెక్టర్ సరళ, సెర్ప్ అదనపు డైరెక్టర్ మహిత, డీఆర్డీఏ-వెలుగు డిపిఎం బి.గంగాధర్, జిల్లా సమాఖ్య సెక్రెటరీ, విఓఏలు, తదితరులు పాల్గొన్నారు.

# టీటీడీకి రెండు మొబైల్ ఫాస్ట్ ఫుడ్ వ్యాన్లు విరాళం

**అంకుశం న్యూస్ తిరుమల ఏప్రిల్ 4:** తిరుమల శ్రీవారికి శుక్రవారం బెంగళూరులోని ఎం.ఎస్.రామయ్య విద్యా సంస్థలకు చెందిన ఎం.ఎస్.సుందర్ రామ్ అనే భక్తుడు అన్న ప్రసాదాలను భక్తులకు పంపిణీ చేసేందుకు రూ.45 లక్షల విలువైన అశోక్ లేల్యాండ్ కంపెనీకి చెందిన రెండు బడా దోస్త్ మొబైల్ ఫాస్ట్ ఫుడ్ వ్యాన్లను విరాళంగా అందించారు. ముందుగా అలయం వద్ద ఈ వాహనానికి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వాహనం తాళాలను టీటీడీ అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరికి అందజేశారు. ఈ సందర్భంగా అదనపు ఈవో మీడియాతో మాట్లాడుతూ ఈ అత్యాధునిక వాహనాలు భక్తులకు అన్న ప్రసాదాలు పంపిణీ చేసేందుకు బాగా ఉపయోగపడతాయని చెప్పారు. భక్తుల రద్దీ అధికంగా ఉన్న సమయంలో కూడా క్యూలైన్ల వెంబడి ప్రసాదాలు, తాగునీరు పంపిణీ చేసేందుకు ఉపయుక్తంగా ఉంటాయని తెలిపారు. ఈ వాహనాలతో ఒకేసారి 03వేల మందికి అన్న ప్రసాదాలు పంపిణీ చేయవచ్చన్నారు. ఈరోజు నుండి ఈ వాహనాలను వినియోగించనున్నట్లు



వెల్లడించారు. దాతలు ప్రస్తుతం రెండు వాహనాలను విరాళంగా ఇచ్చారని, మరో వాహనం డిజైనింగ్ లో ఉన్నందున త్వరలో అందివ్వనున్నారని తెలియజేశారు. ఈ సందర్భంగా దాతలను అదనపు ఈవో అభినందించారు.

ఈ కార్యక్రమంలో టీటీడీ ట్రాన్స్ పోర్ట్ డిపో మేనేజర్ శ్రీమతి లక్ష్మీ ప్రసన్న, ఇన్ ఛార్జ్ డీఐ హరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా తిరుపతి శ్రీ కోదండరాముడి చక్రస్నానం

- ముగిసిన బ్రహ్మోత్సవాలు

**అంకుశం న్యూస్ తిరుపతి ఏప్రిల్ 4:** తిరుపతి శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాల్లో చివరిరోజైన శుక్రవారం ఉదయం కపిలతీర్థంలోని పుష్కరిణిలో చక్రస్నానం నేత్రపర్వంగా జరిగింది. విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని పుణ్యస్నానాలు ఆచరించారు. రాత్రి ధ్వజావరోహణంతో బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి. ముందుగా ఉదయం 7.30 గంటలకు శ్రీ లక్ష్మణ సమేత సీతారాములవారు పల్లకిలో కపిలతీర్థానికి వేంచేశారు. ఉదయం 9 నుండి 10.30 గంటల వరకు స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులకు శ్రీ వేణుగోపాలస్వామివారి ఆలయ మండపంలో స్నపనతిరుమంజనం వేడుకగా నిర్వహించారు. ఇందులో సీతారామ లక్ష్మణ సరసన చక్రత్తాళ్వార్లు పాలు, పెరుగు, కొబ్బరి నీళ్లు, పసుపు, చందనంలతో అభిషేకాలు అందుకుని ప్రసన్నులయ్యారు. అనంతరం అర్చకుల వేదమంత్రోచ్ఛారణ నడుమ శాస్త్రోక్తంగా చక్రస్నానం నిర్వహించారు.

ఆ తరువాత అక్కడినుండి స్వామివారు శ్రీ




గోవిందరాజస్వామి ఉన్నత పాఠశాలలోని పి.ఆర్ తోటకు వేంచేశారు. సాయంత్రం అక్కడి నుండి బయలుదేరి తీర్థకట్ట వీధి, కోటకొమ్మల వీధి, కొత్తవీధి మీదుగా శ్రీ కోదండరామాలయానికి చేరుకుంటారు. మధ్యలో శ్రీ ఆంజనేయస్వామివారి ఆలయం, శ్రీవైఖానసాచార్యుల ఆలయంలో ఆస్థానం నిర్వహించనున్నారు.

రాత్రి 8.30 నుండి 9.30 గంటల వరకు ధ్వజావరోహణ ఉత్సవంతో శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి.

ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, ఆలయ డెప్యూటీ ఈవో శ్రీమతి నాగరత్న, ఏఈవో రవి, సూపరింటెండెంట్ మునిసంకర్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ సురేష్, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## నిషేధిత జాబితాలో ఉన్న డాటెడ్ ల్యాండ్స్ సమస్యల పరిష్కారానికి చర్యలు

- : జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,



**అంకుశం న్యూస్అనంతపురం, ఏప్రిల్ 04 :** అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం అనంతపురం డివిజన్ కు సంబంధించి జిల్లాస్థాయి డాటెడ్ ల్యాండ్స్ కమిటీ, డిఎల్సి/ డిఎల్ఎన్సి సమావేశాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిషేధిత జాబితాలో ఉన్న డాటెడ్ ల్యాండ్స్ ని తొలగించేందుకు, "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో వస్తున్న అర్జీలకు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతివారం షెడ్యూల్ చేసుకుని జిల్లాస్థాయి డాటెడ్ ల్యాండ్స్ కమిటీ సమావేశాన్ని నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో 22ఏకు సంబంధించి బుక్కరాయసముద్రం, కళ్యాణదుర్గం మండలాలకి సంబంధించిన 6 కేసులకు సంబంధించి విచారించగా, అందులో 5 కేసులను ఆమోదించడం జరగగా, 1 కేసును తిరస్కరించడం జరిగింది. డాటెడ్ ల్యాండ్స్ కి సంబంధించి బుక్కరాయసముద్రం మండలానికి సంబంధించిన 2 కేసులకు సంబంధించి విచారించగా, 2 కేసులను ఆమోదించడం జరిగింది. అలాగే రాయదుర్గం మున్సిపాలిటీకి సంబంధించి డిఎల్ఎన్సి (డిస్ట్రిక్ లెవెల్ నెగోషియేషన్) నిర్వహించి ఒక ఎకరా 43 లక్షలకు నిర్ణయించడం జరిగింది. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, డిఆర్ఓ ఏ.మాలోల, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ తిప్పేనాయక్, ఆర్డీఓలు కేశవ నాయుడు, వసంతబాబు, కలెక్టరేట్ ఈ సెక్షన్ సూపరింటెండెంట్ రియాజుద్దీన్, ఆయా మండలాల తహసీల్దార్ లు పుణ్యవతి, మహబూబ్ భాష, భాస్కర్, నాగరాజు, కలెక్టరేట్ ఈ సెక్షన్ డిటి ప్రభంజన్ రెడ్డి, రాయదుర్గం మున్సిపల్ కమిషనర్, తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు టవల్స్ అందజేత



**అంకుశం న్యూస్ ధర్మవరం ఏప్రిల్ 4:** ధర్మవరం ఫైర్ ఆఫీస్ లో పనిచేయు ఎస్. రవీంద్ర నాయక్ శుక్రవారం తమ మామ ఏ. రామచంద్ర నాయక్ జ్ఞాపకార్థం గొట్లూరు అనాధ ఆశ్రమం లో ని వారికి టవల్స్ అందజేశారు. వారికి నూతన తెలుగు సంవత్సరం ప్రారంభం శుభాకాంక్షలు తెలిపారు.

## గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ప్రారంభించినఎమ్మెల్యే నల్లమిల్లి.



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఏప్రియల్ 05:** బిక్కవోలు మండలం రంగాపురం పంచాయతీ కార్యాలయంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో గ్రామంలో ఏర్పాటు చేసిన 3 లక్షల 20 వేల రూపాయలతో 21 సీసీ కెమెరాలను ప్రారంభించిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గ, మండల, గ్రామ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వికాస్ విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు




**అంకుశం న్యూస్ విజయవాడ ఏప్రిల్ 4:** వికాస్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు స్థానిక నున్న గ్రామంలోని వికాస్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ లో ఈరోజు అనగా శుక్రవారం క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది. హైదరాబాద్ వారి రాండ్స్టాడ్ కంపెనీ హెచ్ఆర్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ విద్యార్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరిగింది. వివిధ పరీక్షల అనంతరం 13 మంది విద్యార్థులు ఎంపికైనారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ ఎన్ సత్యనారాయణరెడ్డి గారు మాట్లాడుతూ ఉద్యోగ అవకాశాలు పొందిన విద్యార్థులను అభినందించారు. కళాశాల ప్రిన్సిపల్ పిఎస్ శ్రీనివాస్ గారు మాట్లాడుతూ విద్యార్థులు ఎలాంటి అవకాశాలను ఉపయోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్లేస్మెంట్ ఆఫీసర్ జీవడ్డీ కాసులు విభాగాధిపతులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## పూర్ణాహూతితో ముగిసిన శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి వారి ఆలయ ధ్వజస్తంభం సంప్రోక్షణ




**అంకుశం న్యూస్ తిరుపతి ఏప్రిల్ 4:** అప్పలాయగుంట శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో శుక్రవారం ధ్వజస్తంభం సంప్రోక్షణ పూర్ణాహూతితో శాస్త్రోక్తంగా ముగిశాయి. ఆలయ అర్చకులు శ్రీ సూర్యకుమారాచార్యులు ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం 7.30 నుండి 9.30 గంటల వరకు యాగశాలలో వైదిక కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం 9.30 నుండి 10.30 గంటల వరకు మహా పూర్ణాహూతి, కుంభ ప్రోక్షణ శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో గోవిందరాజన్, ఏఈవో దేవరాజులు, సూపరింటెండెంట్ శ్రీమతి శ్రీవాణి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శివకుమార్, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## పోలీసు సిబ్బంది సమస్యలు పరిష్కరిస్తాం

- విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్,

సిబ్బంది సమస్యల పరిష్కారంకు ప్రత్యేకంగా "పోలీసు వెల్ఫేర్ డే" నిర్వహించిన జిల్లా ఎస్పీ

సిబ్బంది నుండి విజ్ఞాపనలు స్వీకరించి, పరిష్కారానికి చర్యలు చేపడతానన్న జిల్లా ఎస్పీ




**అంకుశం న్యూస్ విజయనగరం ఏప్రిల్ 4:** విజయనగరం జిల్లా పోలీసుశాఖలో వివిధ హెూదాల్లో పని చేస్తున్న పోలీసు అధికారులు, సిబ్బంది సమస్యల పరిష్కారానికి జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, అన్నారు ఏప్రిల్ 4న జిల్లా పోలీసు కార్యాలయంలో "పోలీసు వెల్ఫేర్ డే" నిర్వహించి, సిబ్బంది నుండి విజ్ఞాపనలు స్వీకరించి, పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, మాట్లాడుతూ - పోలీసు సిబ్బంది సమస్యల ,పరిష్కారానికి కృషి చేస్తానని, పోలీసు సంక్షేమానికి ప్రాధాన్యత కల్పిస్తానన్నారు. "పోలీసు వెల్ఫేర్ డే" నిర్వహించుటలో భాగంగా పోలీసు సిబ్బంది ఒక్కొక్కరిని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ జిల్లా పోలీసు కార్యాలయంలోని తన చాంబరులోకి పిలిచి, వారి వ్యక్తిగత, వృత్తిపరమైన, శాఖాపరమైన సమస్యలను తెలుసుకొని, వారి నుండి విజ్ఞాపనలు స్వీకరించారు. సిబ్బంది విజ్ఞాపనలు పరిశీలించిన జిల్లా ఎస్పీ, వాటి పరిష్కారానికి సానుకూలంగా స్పందించారు. పోలీసు సిబ్బంది తెలిపిన వ్యక్తిగత, శాఖాపరమైన సమస్యలను జిల్లా ఎస్పీ స్వయంగా పుస్తకంలో నోట్ చేసుకొని, వాటి పూర్వాపరాలు పరిశీలించి, పరిష్కరించేందుకు త్వరితగతిన చర్యలు చేపడతానని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు

# ప్రలోభాలాలులో ప్రజాస్వామ్యాన్ని కూనీ చేస్తున్న కూటమి ప్రభుత్వం

**- ఆ ఎంపీటీసీలకు ప్రలోభాల సమయంలో ఇచ్చిన హామీల అమలులో కూడా మోసాలే**

**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఏప్రియల్ 04:** ఇటీవల జరిగిన బిక్కవోలు ఎంపీపీ ఎన్నికలలో అధికార పార్టీ కూటమినాయకులు అప్రజాస్వామికంగా వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ లను ప్రలోభ పరచుకోవడమే కాకుండా ఆ ఎంపీటీసీలకు ప్రలోభాల సమయంలో ఇచ్చిన హామీల అమలులో కూడా మోసాలకు పాల్పడ్డారని అనపర్తి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు. ఎవరైతే పరలోభాలకు లోనైనా వైఎస్సార్సీపి ఎంపీటీసీలు ఉన్నారో వారులో కొందరు ఇటీవల వాళ్ల సన్నిహితుల దగ్గర కొన్ని విషయాలు వాపోయారని, వై ఎస్ ఆర్ సి పి కి వ్యతిరేకంగా ఓటు వేస్తేఒక ఎంపీటీసీకి అయితే 1,50000 రూపాయలు ఇస్తామని ఆశ చూపించి 1, 25,000 ఇచ్చారని, ఒక ఎంపీటీసీ సుమారు ఒక 30 సంవత్సరాల నుండి తాను ఉంటున్నగ్రామంలో ఒక దేవస్థానం భూమిలో పశువుల పాక వేసుకుని పశుపోషణ చేసుకుంటుంటే వైసీపీకి అనుకూలంగా ఓటు వేస్తే ఆ పాక నుతొలగిస్తామని, మరొక ఎంపిటిసి తన గ్రామంలో ఎరువుల వ్యాపారం చేసుకుంటుంటే వైసీపీకి అనుకూలంగా ఓటేస్తే పురుగుమందుల షాపుపై విజిలెన్స్ మరియు వ్యవసాయ శాఖ అధికారులతో దాడులు జరిపిస్తామని, మరొక ఎంపీటీసీ తన గ్రామంలో సప్లై కంపెనీ నిర్వహించుకుంటూ ఉంటే వైసీపీకి అనుకూలంగా ఓటు వేస్తే ప్రభుత్వ కార్యక్రమాలు అధికారిక కార్యక్రమాలకు మీ సప్లై కంపెనీ కి ఆర్డర్ ఇవ్వము అని, అలాగే మరొక ఎంపీటీసీ



తాను వైఎస్సార్సీపీకి అనుకూలంగా ఓటు వేస్తే తన వాహనంలో గంజాయి పెట్టి కేసులు బుక్ చేస్తామని బెదిరించారని, మరొక ఎంపీటీసీ ఎంపీడీవో ఆఫీస్ నుండి వైఎస్సార్ సీపీకి చెందిన ఎంపీటీసీల గుర్తింపు కార్డులు అధికారుల అంగీకారంతో తీసుకుంటే తర్వాత ఈవిషయాన్ని కూడా అధికారులను ఉపయోగించి తప్పుడు కేసు పెట్టి ఓటింగ్ కు వెళ్లకుండా చేస్తామని స్థానిక పోలీస్ అధికారులు ఉపయోగించి భయపెట్టారని ఇలా వై ఎస్ ఆర్ సి పి ఎంపీటీసీ లను ప్రలోభ పెట్టి బెదిరించి ఎంపీపీ గెలవడం ఇది తమ గొప్పలుగా స్థానిక శాసనసభ్యుడు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి చెప్పుకోవడం వైయస్సార్ సిపి కక్కిన కూడుకి కూటమి నాయకులు కక్కుర్తి పడినట్టు కాదా అని, వైఎస్ఆర్సిపి కి పుట్టిన బిడ్డను బిజెపి బిడ్డగా చెప్పుకోవడానికి ఓటమినేతలకు సిగ్గు అనిపించడం లేదా అని, నేను సామెత కూడా సరిగా పలకలేక పోయాను అని శాసనసభ్యుడు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి వ్యంగంగావిమర్శించారని, ఒకసారి అవసరమైతే నేను మాట్లాడినఆ వీడియో మరలా చూడండి వినండి అని నేను చెప్పింది ఎవరికో పుట్టిన బిడ్డను మీ బిడ్డగా చెప్పుకోవడం కాదా అనే సామెతను స్పష్టంగానే పలికానని, అయితే గతంలో మీరు భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ పేరుని కూడా సరిగా పలక లేకపోయిన విషయం మరిచిపోయి తన సామెతను వ్యంగంగా మాట్లాడడం రామకృష్ణారెడ్డికి సరికాదని అన్నారు

# దారి దోపిడీకి యత్నించిన ముగ్గురు యువకులను అరెస్ట్





**సమాచారం అందుకున్న వెంటనే స్పందించిన పోలీసులు**

**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఏప్రియల్ 04:** అనపర్తి కరివేపాకుపేట అనబడే బాబు జగ్జీవన్ రావ్ నగర్ లో దోపిడీకి యత్నించిన ముగ్గురు యువకులను అరెస్ట్ చేసినట్లు సీఐ వి. సుమంత్ తెలిపారు. ఈసందర్భంగా అనపర్తి సిఐ సుమంత్, ఎస్సై శ్రీనునాయక్, అడిషనల్ ఎస్సై దుర్గాప్రసాద్ పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశంలో ఏర్పాటు చేసిన కేసుకు సంబంధించి వివరాలు వివరించారు. ఫ్లైవావర్ దాటిన తరువాత బిఎస్ఎన్ఎల్ ఆఫీసు రోడ్డు కరివేపాకు పేటకు చెందిన ఆకుల సురేష్ తిరుపతి ట్రైన్ ఎక్కే నిమిత్తం స్థానిక రైల్వే స్టేషన్ కు వెళ్లే సమయంలో స్థానికంగా నివాసం ఉండే పిల్లి కార్తీక్, అతని స్నేహితులు అయినవిల్లి వినయ్, అంజి అనే ముగ్గురు యువకులు అతనిపై దాడి చేసి, జేబులోని ఫోను,1500 నగదు లాక్కున్నారు. అతని భార్య భయపడి కేకలు వేయగా ఆమెను చంపేస్తామని చాకుతో బెదిరించారు. పిల్లి కార్తీక్ గతంలో గంజాయి కేసులోనేకాక కరివేపాకు పేటలోని ఒక వృద్ధురాలిపై దాడి చేసి చేతి గాజులు దొంగిలించాడు. తరువాత బంగారు గాజులు అనుకుని రోల్డ్ గోల్డ్ దొంగలించిన కేసులో కూడా ముద్దాయిగా ఉన్నాడు. ముగ్గురిని అదుపులోకి తీసుకుని అరెస్టు చేసిన గురువారం మీడియా ముందు హాజరు పరిచారు.ఇంకా విచారణ చేస్తున్నామని సీఐ సుమంత్ తెలిపారు. ఈకార్యక్రమంలో సిఐ సుమంత్, ఎస్సై శ్రీనునాయక్, అడిషనల్ ఎస్సై దుర్గాప్రసాద్,కానిస్టేబుల్స్ శంకర్, దుర్గ ప్రసాద్, వెంకటరావు, గంగాధర్, అశోక్ పాల్గొన్నారు.

## 100 కాల్ కి స్పందించి ఒక వృద్ధుడు ప్రాణం కాపాడిన అనపర్తి పోలీసులు

**అనారోగ్య సమస్యలను తట్టు కో లేకే ఆత్మహత్యాయత్నం**



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఏప్రియల్ 04:** అనారోగ్య సమస్యలను తట్టు కో లేక అనపర్తి గ్రామానికి చెందిన సత్తి రామారెడ్డి అనే వృద్ధుడు అనపర్తి ధరణికోట శివాలయం వద్ద ఎర్ర కాలువ రేవులోదిగి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించాడు. వృద్ధుడు మునుగుతూ తేలుతూ కాలువలో కొట్టుకుపోతుండగా కెనాల్ రోడ్డుపై వెళ్తున్న కొందరు స్పందించి 100 కాల్ చేసారు. కాల్ సెంటర్ వారు వెనువెంటనే స్పందించి అనపర్తి పోలీసులకు సమాచారం అందించడంతో సమాచారం అందుకున్న అనపర్తి పోలీస్ స్టేషన్ రైటర్ శంకర్ సదురు సమాచారాన్ని ఎస్సై శ్రీను నాయక్ కు తెలియపరచి వెంటనే కాలువలో కొట్టుకుపోతున్న వ్యక్తిని ఇటికల భట్టిలో పనిచేస్తున్న వారి సహకారంతో స్టేషన్ రైటర్ శంకర్ మరియు అనపర్తి సబ్ ఇన్స్పెక్టర్ శ్రీను నాయక్ బయటికి తీసి కాపాడి సపరియలు చేసి బట్టలు తొడగించి 108 అంబులెన్స్ లో గవర్నమెంట్ హాస్పిటల్ కు పంపించి ప్రతిమ చికిత్స చేయించినారు,ఎస్ఐ శ్రీను నాయక్,స్టేషన్ రైటర్ శంకర్, 108 సిబ్బందికి సమాచారం అందించి వెనువెంటనే కాలువ వెంబడి వృద్ధుడు కొట్టుకుపోతున్న ప్రాంతానికి చేరుకొని అతడిని ఒడ్డుకు చేర్చి ప్రాణాలు నిలిపారు. అక్కడికి చేరుకున్న 108 సిబ్బంది వృద్ధుడికి ప్రధమ చికిత్స అందించి అనపర్తి ఏరియా ఆసుపత్రికి తరలించడంతో వృద్ధుడు ప్రాణాపాయం నుండి బయటపడ్డాడు. 100 కాల్ అందుకోగానే స్పందించిన సిబ్బందిని వెనువెంటనే స్పందించిన ఎస్సై శ్రీను నాయక్ రైటర్ శంకర్ లను బట్టిలో పనిచేస్తున్న కార్మికులును పలువురు అభినందించారు

# చంద్రన్న పాలనలో సంక్షేమ రాజ్యం



**- త్వరలోనే గార్మెంట్స్ పరిశ్రమకు శంకుస్థాపన**
**- బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ**



**అంకుశం న్యూస్ పెనుకొండ ఏప్రిల్ 4 :** రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేని విధంగా సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో సంక్షేమ రాజ్యం కొనసాగుతున్నదని అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తున్నదని బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ అన్నారు .అభివృద్ధి ఒకవైపు, మరోవైపు సంక్షేమం సమపాళ్ళలో అమలు చేస్తూ ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ కూటమి ప్రభుత్వం ముందుకెళ్తోందని మంత్రి సవితమ్మ అన్నారు. పెనుకొండ మండలం నాగులూరు గ్రామంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. మొదటగా జలజీవన్ మిషన్ పథకం కార్యక్రమంలో భాగంగా నాగులూరు గ్రామంలో నూతన బోరు వేయటానికి పూజ చేశారు అనంతరం 1 కోటి 5 లక్షల రూపాయలతో పూర్తి చేసిన సిసి రోడ్డు ప్రారంభించిన మంత్రి సవితగారు.అనంతరం మీడియా తో మాట్లాడుతూ ప్రజలు కలలకు ప్రతిరూపంగా, వారి ఆశలు నేరవేర్చే ప్రభుత్వంగా కూటమి ప్రభుత్వం అని మంత్రి సవితమ్మ అన్నారు.ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు పరుస్తూ వస్తున్నామని,ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న గ్రామీణ రహదారులను ఒక్కొక్కటిగా పూర్తిచేసుకుంటూ వస్తున్నామని తెలిపారు. ఇచ్చిన మాట కోసం రాష్ట్రంలో అనేక రకాల ఆర్థిక ఇబ్బందులు ఉన్నా మాటకు కట్టుబడి ప్రతి హామీని కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. వృద్దులు, వితంతువులు, వికలాంగులకు ప్రతి సారి టిడిపి హయాంలోనే ఫించన్ పెంచడం జరిగింది. గతంలో ఎన్టీఆర్ మొదలుకొని ఇప్పుడు చంద్రబాబు నాయుడు వరకూ 200 నుండి 1000 నుండి 2000 వరకూ ఫించన్ ను పెంచిన ఘనత టిడిపికే దక్కుతుంది. 2వేల నుండి 3వేలు తీసుకుని రావడానికి ఐదేళ్ళు పట్టినప్పటికీ పూర్తిగా అమలు చేయలేక పోయారని తెలిపారు. 3 వేల నుండి 4వేలు పెంచడంతో పాటుగా ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకూ 3 నెలలకు వెయ్యి వెయ్యి కలిపి 3 వేల రూపాయలు ఇచ్చి ఫించన్ పంపిణీలో చరిత్ర సృష్టించడం జరిగిందన్నారు. అన్ని వర్గాల వారిని అభివృద్ధి చేందేలా కూటమి ప్రభుత్వం పాలన సాగుతోందని మంత్రి తెలిపారు. త్వరలోనే పెనుకొండ ,రొద్దం పరిసర ప్రాంతాలలో మహిళలకు ఉపాధి కోసం గార్మెంట్స్ పరిశ్రమను ఏర్పాటు చేస్తామని పరిశ్రమ స్థాపన కోసం స్థల పరిశీలన కూడా జరుగుతోందని మంత్రి సవిత తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు కూటమి నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...

## రంగాపురంలో సీసీ రోడ్లు ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే నల్లమిల్లి.



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఏప్రియల్ 04:** బిక్కవోలు మండలం రంగాపురంలో 38.82 లక్షల రూపాయలతో 10 సీసీ రోడ్లును ప్రారంభోత్సవం చేసిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గ, మండల, గ్రామ, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 38 మార్కెట్ కమిటీలకు ఛైర్మన్ల నియామకం

**- 31 టీడీపీ, 6 జనసేన, ఒకటి బీజేపీ నేతలకు అవకాశం**

**(అంకుశం, అమరావతి, ఏప్రిల్ 4):** రాష్ట్రంలో 38 మార్కెట్ కమిటీలకు ఛైర్మన్లను ప్రభుత్వం నియమించింది. వాటిలో 31 టీడీపీ, 6 జనసేన, ఒకటి బీజేపీ నేతలకు అవకాశం కల్పించారు. మిగిలిన మార్కెట్ కమిటీలకు త్వరలోనే ఛైర్మన్లను ప్రకటిస్తామని ప్రభుత్వం వెల్లడించింది. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 47 మార్కెట్ కమిటీలకు ఛైర్మన్లను ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే.

## జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు ఇంటర్న్ షిప్ కార్యక్రమాలు.

**- హెడ్మాస్టర్ సుమన.**



**అంకుశం న్యూస్ ధర్మవరం ఏప్రిల్ 4:** పట్టణంలోని జీవీఈ జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షలు వ్రాసిన విద్యార్థినీలకు వేసవి సెలవుల్లో భాగంగా ఇంటర్నెట్ షిప్ కార్యక్రమంలో భాగంగా సమగ్ర శిక్ష అభియాన్ వారి ఆధ్వర్యంలో పది రోజులు పాటు శిక్షణ నిర్వహిస్తున్నామని హెడ్మాస్టర్ సుమన, ఒకేషనల్ టీచర్లు కళ్యాణి అనూష లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వృత్తి విద్య కోర్సులు రెండు విభాగాలుగా ఉన్నాయని అందులో యాపిరల్ అండ్ మేడ్ అప్స్ అండ్ బ్యూటీ వెల్నెస్ అను వాటికి శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇటువంటి కోర్సులు బాలికలకు తమ చదువు ముగించుకున్న తర్వాత జీవితంలో ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ఇటువంటి కోర్సులు పట్ల విద్యార్థినీల తల్లిదండ్రులు కూడా తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## అనాధ ఆశ్రమం లో బత్తలపల్లి గ్రామస్తుల అన్నదానం



**అంకుశం న్యూస్ ధర్మవరం ఏప్రిల్ 4:** ధర్మవరం నియోజకవర్గం బత్తలపల్లి గ్రామం ఏడవ తరగతి విద్యార్థి జీవన్ సాయి పుట్టినరోజు సందర్భంగా తల్లి తండ్రులు ఎమ్. విశ్వనాధ్, ఎమ్. మాధవి, కుటుంబం శుక్రవారం గొట్లూరు అనాధ ఆశ్రమం లో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమం లో ఎమ్.సార్విక సాయి ఎమ్. మల్లికార్జున, ఎమ్. నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## జిబిఆర్ కాలేజీ లో క్యాంపస్ డ్రైవ్ కి విశేష స్పందన

**క్యాంపస్ ఇంటర్వ్యూలు విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి-ప్రిన్సిపల్ అబ్బాయి రెడ్డి**



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఏప్రియల్ 04:** జిబిఆర్ డిగ్రీ కళాశాల అనపర్తి ప్రాంగణంలో జరిగిన దివిస్ లేబరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్ క్యాంపస్ డ్రైవ్ కు వివిధ కేటగిరీలకు చెందిన విద్యార్థులు 70 మంది హాజరు అయినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్ పీ అబ్బాయి రెడ్డి తెలిపినారు వీరిలో స్త్రీలు ఏడుగురు పురుషులు 30 మంది కి ప్రాథమిక సెలక్షన్ ఇవ్వడం జరిగింది వీరిని ఆగస్టు నెల నుండి ఉద్యోగంలోనికి తీసుకోవడానికి నియామక ఉత్తర్వులు సెలెక్ట్ అయిన విద్యార్థులకు మెయిల్ కు పంపడం జరుగుతుందని దివిస్ హెచ్ఆర్ డిపార్ట్మెంట్ కు చెందిన డాక్టర్ బి పూర్ణచంద్రరావు తెలిపినారు ఇటువంటి క్యాంపస్ ఇంటర్వ్యూలు తమ కళాశాలలో జరగడం ఎంతో ఆనందదాయకమని ఇంటర్మీడియట్ ప్రిన్సిపాల్ పి ఆర్ ఎల్ స్వామి తెలిపినారు. ఈ కార్యక్రమంలో కెమిస్ట్రీ హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ కే రామకృష్ణ ,ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఆనందరావు, ఇతర అధ్యాపక బృందం పాల్గొన్నారు